# పవర్ ప్లాంట్ నిర్మాణం అబద్ధం

- మీ గ్రామాలకు నాది భరోసా
- ఝూటా పార్టీలను నమ్మి మోసపోవద్దు
- గుజరాత్‌లో పాలన బాగుంటే అక్కడి కూలీలు వలస ఎందుకు వస్తున్నారు?
- 24 గంటల కరెంట్ కావాలా? మూడు గంటలు కావాలా?
- బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- గ్రామాల్లో ఘన స్వాగతం పలికిన ప్రజలు



బతుకమ్మలతో స్వాగతం చెప్పడానికి వచ్చిన మహిళలతో సెల్ఫీ దిగుతున్న దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

తొగుట, అక్టోబర్ 29: పవర్ ప్లాంట్ నిర్మాణం అసత్య ప్రచారమని, ప్రతిపక్ష నాయకుల మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని జప్తిలింగారెడ్డిపల్లి, సింగరాయి మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వాహించారు. లింగాపూర్, బంజరుపల్లి, చందాపూర్, రాంపూర్, తొగుట గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డికి ప్రజలు డప్పు చప్పుళ్ళ, బోనాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాతి పాలన బాగుంటే కూలీలు తెలంగాణకు ఎందుకు వలస వస్తున్నారని ప్రశ్నించారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో హామీలు ఇచ్చిన నాయకులు ఎన్నికల తర్వాత ప్రజల మధ్య లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీకి ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని, అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధనాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధి అతి తక్కువకాలంలో చేసి చూపించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులతో దుబ్బాక నియోజకవర్గంలో లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఎండాకాలంలో గోదావారి నీటిని కుడవెళ్లి వాగులోకి తరలించి రైతుల పంటలను కాపాడిన ఘనత సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులదేనన్నారు. గత ప్రభుత్వల హయాంలో తాగు, సాగు నీటికి ప్రజలు అల్లాడిపోయారని ఆనాటి సంఘటనలను గుర్తు చేశారు. గోదావరి నీరు ఇక్కడికి రావడం మన అదృష్టమని, సీఎం కేసీఆర్‌కు ప్రజలు, రైతులు రుణపడి ఉంటారని చెప్పారు. అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆదరించాలని, కారు గుర్తుకు ఓటు వేసి దుబ్బాకలో, రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ హరికిషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీకాంకాత్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొమురయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోవర్ధన్, సర్పంచ్‌లు రజితాశ్రీశైలం, చిలువేరు జ్యోతి, మల్లారెడ్డి, మంజులాసత్యానారాయణ, శ్యామల అంజనేయులు, లీలాదేవి వెంకటేశం, ఎంపీటీసీ సుతారి లతారమేశ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు కనుకయ్య, వెల్పుల స్వామి ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, నాయకులు పబ్బతి శ్రీనివాస్‌రెడి ఉన్నారు.



ప్రభాకర్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న వెంకట్రావ్‌పేట గ్రామస్తులు

## కేసీఆర్‌కు మద్దతు తెలిపిన యూపీ సెటిలర్స్



కేసీఆర్‌కు మద్దతు తెలుపుతున్న యూపీ రాష్ట్రానికి చెందిన నేతలు

గజ్వేల్, అక్టోబర్ 29: గజ్వేల్‌లో తమ మద్దతు సీఎం కేసీఆర్‌కే అంటూ యూపీ రాష్ట్రానికి చెందిన సెటిలర్స్ ఆదివారం గజ్వేల్‌లో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. ఏండ్లుగా గజ్వేల్‌లోనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని ఉంటున్న తామంతా ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే ఉంటామన్నారు. యూపీ నుంచి వచ్చిన తమను సీఎం కేసీఆర్ అక్కున చేర్చుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరినీ తెలంగాణ ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు. ఎవరికి ఎలాంటి ఆదప వచ్చినా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ఉడేం కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్, ఆర్‌కే శ్రీనివాస్ ఉన్నారు.



రేకొండలో జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

**అసైన్డ్ భూములకు పట్టాలిచ్చేందుకు కృషి చేస్తాం**

- 'కాళేశ్వరం'జలాలతో మెట్టప్రాంతాన్ని సస్యశ్యామలం చేశాం
- బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్ కుమార్
- చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం

చిగురుమామిడి, అక్టోబర్ 29: బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి వేగంగా సాగుతున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. చిగురుమామిడి మండలంలోని రేకొండ, బొమ్మనపల్లి, సుందరగిరి, ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ హుస్నాబాద్ ఇన్‌చార్జి, మాజీ మంత్రి పెద్దిరెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ, 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో పూర్తిగా వెనకబడిందన్నారు. మెట్టప్రాంతమైన చిగురుమామిడి మండలానికి 'కాళేశ్వరం'జలాలను అందించి బీడు భూములను సైతం సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. రేకొండ చెరువు గతంలో నీరు లేక ఎండిపోయేదని, నేడు నిండుగా కళకళలాడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములు ఉన్న వారందరికీ పట్టాలు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు.

**సీఎం కేసీఆర్‌ను బొమ్మనపల్లికి తీసుకువస్తా..**

తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన బొమ్మనపల్లి అంటే సీఎం కేసీఆర్‌కు ఎంతో అభిమానమని, ఇదే విషయాన్ని ఆయన పలు సందర్భాల్లో గుర్తు చేశారని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ తెలిపారు. గ్రామంలోని పలువురి పేర్లు సైతం సీఎం ప్రస్తావించారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ మూడోసారి సీఎంగా నిలబెట్టాలన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయిన వెంటనే బొమ్మనపల్లికి హెలిక్యాప్టర్‌లో తీసుకువస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, మహిళా అధ్యక్షురాలు అందె సుజాత, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు సాంబారి కొమురయ్య, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ పేనుకుల తిరుపతి, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, పన్యాల శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచులు పిట్టల రజిత, కానుగంటి భూమ్ రెడ్డి, చెప్యాల మమత, పెద్దపల్లి భవాని, ఎంపీటీసీలు కొత్తూరు సంధ్య, మిట్టపల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు బిల్ల వెంకట్‌రెడ్డి, కత్తుల రమేశ్, కొమ్ము కొమురయ్య, రాగుల వెంకటయ్య, తోడేటి శ్రీనివాస్, మండల నాయకులు వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ రామోజు రజిత, సింగర్ వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకవరం భవానీ, రామోజు కృష్ణమాచారి, కొత్త కైలాసం పాల్గొన్నారు.



రేకొండలో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్ కుమార్



బొమ్మనపల్లిలో కుండల తయారీని పరిశీలిస్తున్న సతీశ్‌కుమార్



బొమ్మనపల్లిలో ర్యాలీగా బయలుదేరిన ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్



రేకొండలో కార్యకర్తను ఎత్తుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్

### అడుగడుగునా నీరాజనం

ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు ఆయా గ్రామాల్లో గౌడ, కురుమ యాదవ, కుమ్మరి తదితర కులస్తులు అడుగడుగునా డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టారు. ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతం పలికారు.